# మనసు నిండింది

ఉమాశివ

"ఛీ...నీయవ్వ....లగ్గంల....అగ్గివడ... లగ్గం కున బారేత్తు ఇదొక లగ్గం దీందో కథ."

"ఏమైంది బాపు...."

ఏందా నీయవ్వ....కూసుండి ఇస్త్రార్లల్ల దినుడుగాదు.....నిలవడి తాటిబట్టాని "బొక్కుతాంద్రు గాడ్దికొడుకులు. .ఇంత గరీబుగాన్కి ముద్దబెట్టని లగ్గం.. .ఏ లగ్గంర. నీయవ్వ . దునియా మారిపోయింది."

"ఆళ్ళు తాటిలల్ల దింటే నీకేంది.. . ఎండ్ల దింటే నీకేంది బాపు. .."

"అరెగాడ్డికే. నువ్వు సప్పుడుజేయక. ఇస్త్రార్ల దావతైతే ఎంగిలి ఇస్తర్లు బైట బడేసేటోళ్ళు మన బిచ్చపోళ్లకు ఒక పొద్దు తిండి దొరికెడిది. తాటిలల్ల ఎవలకు వాళ్లు.....ఎంత గావలిస్తే గంత బెట్టుకుని నిలవడి తిరాంగా దిన్నంక ఆండ్ల యింక ఏం మిగిలిస్తరురా . . ఎవలన్నా యిడిసిపెట్టినాగాని అది ఆ తోటిలు గడిగే పనోళ్లకు పోతదిగాని బిచ్చపోళ్లకు ఏమొస్తదిగా....సీ నీయవ్వ లగ్గం లగ్గం అని ఎంత ఆశపడిన.... లగ్గంల మన్నువడ..."

"నేనందుకే జెప్తబాపు....గీ అడ్కదినుడు బందుబెట్టి...నైకీర్ జేస్కుందామని....పొద్దుగాల సంది లగ్గం లగ్గం అనుకుంట మస్తు ఎగిరినవ్. ఆడ మెతుకు దొరకకపాయె. మళ్లా యిపుడుబోయి ఊరిమీద బడాల్నా. ..?"

"ఎవరికోసంరా మరి.. ..ఎవరి కడుపుగాల్తే వాడు మరి చిప్పబట్టుకుని అడుక్కదినాలె....నడు గా లగ్గం బువ్వదొరకదని తెల్సి మనోళ్లందరు అప్పడే ఊర్లోకి బోయింద్రు."

"ధూ నీయవ్వ కుక్కబతుకైపోయింది ఆడ గాదంటె ఈడ....ఈడ గాదంటే ఆడ...."

"ఆడ....ఈడ అడుక్కదినక నీవేమన్న జాగీర్‌దార్ ననుకుంటున్నావురా భేవకూఫ్.. .నడు జల్డి. నీయవ్వ నీతోని పెద్ద పరేషాన్ అయిపోయింది నాకు."

"బాపు....."

"అరె జల్ది నడురా. .. తరువాత బాతలేద్దువుగాని... .కడుపుగాలి సత్తున్నగాదురా ...నడు....నడు."

* * * * * *

"బాపు... ."

"ఏందిరా వారి. ."

"రేపటి సంది నేను సర్కార్ బడికి పోయి సదుకుంట. . నేను ఇగ అడుక్కదిన .."

"ఏందిరా.....సర్కార్ బళ్ల సదుకుంటావ్. ..అరె వారీ... నీ వెవళ్లకు బుట్టినవ్‌రా......?"

"నీకే.. ."

"మరింకేందిరా.. ..గట్ల మాట్లాడుతవ్.....?"

"అరె వారి.....మా తాత ఏం జేసెచోడ్లో ఎరికేనారా?...."

"ఏం జేసేటోడు.....?"

"అడుక్కధినెటోడు."

"మా నాయన ఏం జేసేటోడో ఎరికేనారా....?"

"ఏం జేసేటోడు....."

"నీయవ్వ నీతలకాయల మెదడుగాదుర మట్టి వున్నది. మా నాయనగూడా అడుక్కదినేటోడు నవాబుతరీక. ..."

"నవాబులు అడుక్కతింటగా ఏడ్నన్న

"లేకుంటే బండగొట్టి సంపాదిస్తారనుకున్నావురా.....కాకుంటే వాళ్లుబోయి చిప్పబట్టుకుని అడుక్కదినకున్నా మనుష్యులనుబెట్టి అడిగిపించేటోళ్లు."

"ఏంది...."

"పన్నులని అదని.. ఇదని - అడుక్కనేటోళ్లు.. లేకుండే ఆళ్లకేడనుంచి వస్తయిరా పైసల్ అరెవారి నిరుడు ఓట్లు ఎలక్షన్లు అయినయి ఏర్పాటేనా -"

"అవ్ "

"అపుడేం జేసింద్రురా. ..మన చెట్టు కాడికి వచ్చి అడుకోలేదురా ?"

"ఏంది. .?"

"ఓట్లురా అరె వారి జంగపోడంటే ఎర్కైనారా..."

"ఎవరు. "

"దేవుడురా... .శివుడు. శివు డేంజేసెటోడ్లో ఎరికేనా రా . "

"ఏం జేసేటోడు . ?"

"జంగమయ్య -ఏశంగట్టి అడుక్కతినేటోడురా.. ..అరె మనల్ని బుట్టించిన గా భగమంతుడే అడుక్కదిన్నంక మనం అడుక్కదింటే తప్పేందిరా..... మనల్ని పాలించే సర్కారే అడుక్కదిన్నంక మనం అడుక్కడింటే తప్పేందిరా ....."

"గది గాదు బాపు.....నేను సదుకుంటా.. "

"నువ్ సదూకుంటే నీకు బువ్వెవడు బెడ్తడురా?"

"నువ్వేబెట్టాల ...ఏంటికి గన్నవ్....?"

"అవ్.....నిన్నడిగి కనలే.....తప్పైపోయింది. గిసొంటి బేమాన్‌గాడు బుడుతాడని దెలిస్తే నీయవ్వ నిన్ను గనకపోనేపోయేదిరా...."

"నేనేం జేసిన....?"

"ఛీ నీయవ్వ బిచ్చపోళ్లల్ల తప్పబుట్టినవ్‌రా.....జాగీర్‌దార్ తీరు మాట్లాడుతవ్. సదుకుంటా సదుకుంటా గివేమాటలు....గటుసూడు.... గా బోయేటోళ్లందరు ఎవరో ఎరికేనా? ఆళ్లుగూడా బిచ్చరాళ్లె."

"సీ.....గట్ల మాట్లాడుతవ్....అళ్లు కాలేజిలో సదివేటోళ్లుగాదూ..."

"గది యియాలటి మాట.....రేపటి సంది ఆళ్లుగూడ అడుక్కదినబోతరు."

"ఏడికి...."

"నౌఖరికోసం.....కొలువుకోసం...."

"భాపు దేనికేదో ఒకటి మాట్లాడి...నా నోరు ముయిపిస్తవ్...నేను సదవుకుంటనే. ."

"సదువుకో....కాని సద్దిపెట్టేటందుకు నేనుండగదా...."

"ఏడ్కిబోతున్నవ్ . "

"రేలుగాడిల పట్నం బోతున్న . .."

"సీతాన పైసల్ ఏడియి "

"అరె పిసోడివా ఏంది నాకు పైసల్ దేనికి...."

"టిక్కెట్ కోసం "

"నాకు టిక్కెట్ ఎందుకు ...రెళ్ల అడుక్కదింటగూడ...."

"నల్లంగి టిక్కెట్లసారొచ్చి టిక్కెట్ అడిగితే...."

"లేదంటా."

"పోలీసులకు పట్టిపిస్తే. ."

"పట్టిపియ్యని."

"అరె గట్లెట్ల. .."

"అవ్....పట్టుకోకుంటే పట్నంబోత పట్టుకుంటే జైలుకుపోతా మంచిగా సర్కారోల్లే ఒక వారందినాలు బువ్వ బెడ్తరు. ఇడిసిబెట్టినంక మల్ల పట్నంబోతా."

"మల్లా బట్టుకుంటే...."

"అరె పట్టుకోనీరా.....ఆళ్ల కర్మ. .

"పట్నంబోయి ఏం జేస్తవ్. . ?"

"నీ ఇద్దరక్కల జూసొస్త...."

"అవ్ బాపు ఆళ్లను జూసి మస్తు దినాలయింది. నాకుగూడ ఆళ్లను సూడాల్నని వున్నది."

"మరయితే అస్తవా...."

"అస్తగాని...ఆడ అక్కలేం జేస్తరు...'

"ఏం జేస్తరురా అడుక్కదింటరు...నీ తీరు అవారాగానిలెక్క తిరుగుతరనుకున్నవా ఏంది... ?"

"ఛ్చ...ఆల్ల బతుకు కూడా యింతే నన్నమాట..."

"మనకన్నా నయమేతియి...ఆళ్లకు సిన్నప్పటి సంది మంచి పాటలు నేర్పింది మీ యవ్వ. ఆళ్లు మంచి రాగందీసి పాడ్తుంటే మస్తు పైసలేస్తరు."

"అవ్ అవ్వగూడ మంచిగ పాడుతుండే....మరి బావలేంజేస్తరు....?"

"ఏం జేస్తరురా.....ఒక్కడేమో ఒగ కన్ను మూస్కుంట తెరుసుకుంట బసిస్టాండుల అడుక్కతింటడు. ఇంకోడు నేలమీద దేక్కుంట చార్మీనార్ కాడ



అడుక్కదింటడు. నీ అక్కలు రైల్ టేసన్ల అడుక్కదింటరు....నీ అన్నలు ఈడ అడుక్కదింటరు....అడుక్కదిన అనే బద్మాష్గాడివి నీ వొక్కడివే."

"గట్ల దిట్టకు బాపు....అడుక్కదినాలంటే నాకు....మస్తు షరమైతది."

"సీ నీయవ్వ.....అయ్య అడుక్కచ్చి బెడితే....తిన షరం గాదురా...నాకుగాక కాలు రెక్కలు సక్కంగున్నయని నకరాల్ జేస్తున్నవు.....నీయవ్వ. నువ్ బుట్టిననాడే నీ కళ్లతింత జీడిబోసుంటే అయిపోతుండే లేకుంటే ఓ కాలన్న, సెయన్న యిరగగొట్టుంటే మంచిగుంటుండే. అప్పుడు నువ్వే సచ్చినట్టు అడుక్కదినేటోడివి. దినాం నాకీ లొల్లి వుండెడిది గాదు."

"గది గాదు బాపు ."

"మరేందిరా. . "

"అడుక్కదింటుంటే మస్తు బూతులు దిడ్తుంద్రు."

"తిట్టని....ఇవతలకచ్చి నువ్వుగూడ దిట్టు. నీ నోటితిమ్మిరి తీరిందాక."

"ఛీ...గట్ల వాళ్లు దిడుతుంటే ఇజ్జత్ అనిపించదా...?"

"అరె ఆకలి దీర్చుకోను అడుక్క దింటున్నం దానికి ఇజ్జత్ ఎందుకురా?"

"మనం కష్టపడితల్లేదు."

"కష్టపడ్తంలేమా....ఏది ఈ సెట్టు కిందనే గుసో. ఏ ధర్మతల్లిన్నా ఓ ముద్దతెచ్చి ఏస్తదేమో సూస్త.... మనం ఏడకు తిరగకుండనే ఒర్లకుండనే ఏ అయ్యన్నా ఓ పైస తెచ్చేస్తడేమో సూస్త....మనం కష్టపడి ఇల్లిల్లు తిరుగకుండనే నోట్లకి నాలుగేళ్లు పోతున్న యిరా! వారీ!"

"మరి వాళ్లంత మస్తు కష్టపడి సంపాదించుకున్నదాన్ని....మనం..."

"అరె వాళ్లే మనకోసం కష్టపడి సంపాదించి తెచ్చి పోస్తున్నరా....అల్లు సంపాదించిన పైసలల్లకెల్లి....పుణ్యంకో సమో. ...పాపమని జాలిపడో.... చిల్లర ఏస్తున్నరు."

"మరి అన్నం. .?"

"అరె వాల్లేమన మనకోసరం వండుతున్నారా ....వాళ్లు వండుకున్నది వాళ్లు దిన్నంక.....మిగిలింది పారేసుటెందుకని మనకేస్తున్నారుగాని అరె యిది బాగానే వున్నదిరో....నీకు ఎట్లజెప్తె సమజైత దిరా......"

"ఏమో... గీ అడుక్కతినుడు నాకు మంచిగనిపిస్తల్లేదు."

"అరె పిస్సోడా ఈ మనుష్యులు దినమంతా ఏమన్నా జేయుని వాళ్లకు గిట్ట పాపం తల్లకుంట.. దేవునికి పూజలు జేస్తున్నారు. పుణ్యంరావాల్నని మనకు దానం జేస్తున్నారు. దేవుని తరువాత దేవునంతటోళ్లంరా మనం."

* * * * * *

"బాపూ. ."

"ఏందిరా.. ?"

"ఎట్లున్న మన బతుకులు రోత బతుకులు బాపు.. ."

"ఏంటికి... "

## నా దేశం

నాదేశం
స్వాప్నిక ప్రపంచం!
స్థలకాలాల కొలతలుండవు
హేతు వుండదు
తర్కానికసలు తావే లేదు!
ప్రాచీనత, ఆధునికత పక్క పక్కనే
మనిషికొక న్యాయం
మతానికొక ధర్మం.
అనుభూతికీ, ఆలోచనకీ
మాటలకీ, చేతలకీ పొంతనుండదు.
స్వీయవాంఛా పరిపూర్తి తప్ప
విలువలుండవు!

-పి.వి.కృష్ణారావు

"మొన్న ఐలయ్య సచ్చిపోతే ఏంజేసింద్రు..."

"ఏం జేసింద్రురా దుఃఖమొచ్చినోళ్లంతా మస్తు ఏడ్చింద్రు."

"గంతెగదా....ఏడ్వచాతనై ఏడిసింద్రుగాని వాన్ని కాల్వచాతనై కాల్చింద్రా. ఒక దినమంతా గట్లగే పడివున్నదిగదా వాడి శవం."

"ఉంటే ఏందిరా....మల్ల సర్కారోల్లు వచ్చి బండ్ల దీస్కబోలేదా."

"ఆ... ఆ....తీస్కబోయింద్రు. ఆడ ఆల్లు ఆ శవాన్ని ఏమిజేసింద్రో...?"

"ఛీ.. .నీయవ్వ బతుకులల్ల మన్నుబడ "

"అరె వారీ! సర్కారోల్లు.. . ఎవరెవర్కి సావులు జేస్తరో ఎర్కేనారా .. ?"

"ఎవర్కి జేస్తరు.. "

"ఎవర్కిజేస్తర్రా మినిష్టరోళ్లకు.... మన బిచ్చపోళ్ళకిజేస్తరు సూసినవా మనంగూడా సర్కారోళ్లంత గొప్పోళ్లం."

"అవ్.....అల్లకేమో లగ్గంజేసినట్లు జేస్తరు. మనకేమో కుళ్లి పురుగులుబట్టినంక ఇంతగాంచు మూనెబోసి కాలుస్తరు......అది పూర్తిగ కాలినా కాలకున్న దిక్కులేదు."

"అరె మనమే సచ్చినంక....మనిషే బోయినంక యింక శవాలగురించి రంధి బడతావ్ ఎందుకురా.....దేనికైనా నసీబ్ వుండాలరా."

"నసీబ్‌ల లేంది జిందగీల ఎట్ల వొస్తదిరా."

"నీవు గిట్లనే మాట్లాడు....నేను మాత్రం అడుక్కదిన...!"

* * * * * *

"బాపు...!"

"మల్లేందిరా...."

"నీకుగిట్ల మంచిగా బంగ్లాకట్టాలని వుండదా?"

"ఎందుకురా బంగ్లా.....నీకు నీ అన్నలకు భాగాలుపంచనా...."

"నీయవ్వ గదిగాదు బాపు..."

"ఏదిగాదు.....ఇప్పడైతే బాపు.... బాపు....అని ప్రేమగ తిరుగుతున్నారు. నువ్వూ నీ అన్నలు....నాగిట్ల బంగ్లా లుంటే ప్రేమంతా నామీదగాదు నా బంగ్లాలమీద వుంటుండే...గిప్పడైతే నేను సస్తే అయ్యో మా బాపు సచ్చిండు అని ఏడుస్తరు.....నాగిట్ల బంగ్లాలుంటే మా బాపింక ఎప్పుడు సస్తడో అని ఎప్పుడు పంచుకుందమా అని ఎదురుసూస్తరు."

"ఛీ......"

"ఛీ.....ఏంది దునియాల జాస్తలేమా ఏంది?"

"మాగురించికాదు. నీ కసలు మంచిగ సంపాదించాల్నని సుఖంగ వుండాలని వుండనే వుండదా...?"

"ఇప్పుడు సుఖంగలేనా.....ఆకాశమంతా నాదే....భుదేవంతా నాదే. ఈ సెట్లగాలితో ఈ వాగునీళ్లతో సిన్నప్పటి నుండి దోస్తాన నాకు."

"ఏందో....ఎట్లెట్లనో మాట్లాడు తవ్."

"అరె వారి యిపుడు నాతాన ఒక లచ్చ వున్నది. దానిసోపతి యింకో లచ్చ సంపాదించాల అన్న కాయిష్ నాకు లేదురా....ఏమిలేనోడికి ఏ కోర్కెలూ వుండవ్‌రా....గొంచమంతవుంటేనో యింకొంచెం కూడబెట్టాలని ఆశబుడ్తది."

"అరె బాపు.....నాకు సమజ్‌గాక అడుగుతా.....గింత బేఫికర్‌గా ఎట్లుంటున్నవ్ బాపు....?"

"అరె నాకు మస్తు సంపాదించాలని రంధిలేదు. అందుకే మనసు శాంతంగ వున్నది. సంపాదించింది యింకొకడు దోచుకుపోతడని భయంలేదు.....అందుకే ఈ బేఫికర్."

"గట్లగాదు బాపు........పోయిన

నెల ఏమైంది....?"

"ఏమైంది....?"

"సర్కారోళ్లొచ్చిగా సడాక్ (రోడ్డు) పక్క సెట్టుకింద నుంచి ఎల్లగొట్టిలే."

"అవ్.....అందుకే గదా ఈడకొచ్చినం...."

"మల్ల కొన్నిదినాలయినంక ఈడకొచ్చి ఎల్లగొడ్తే...."

"ఎల్లగొట్టనీ.....వాళ్లపని వాళ్లు జేస్తరు మనదారి మనం జూసుకోవాలె. ఈడగాకుంటే మరోకాడా.......ఊరు ఊరంత మనకేకాదుర....ఈ ఊరుగాకుంటే మరో ఊరు దునియానే మనిదిగాదురా."

"బాపు...అవునురా దునియాల మనంత ఇమాన్‌దార్ ఎవరుంటర్ మనంత బేఫికర్ ఎవరికుంటది?"

"అవు దునియాల మనతీరు ఉపాసమెవరుంటరు....మనతీరు పాసిపోయిన కూడు ఎవరుతింటరు. ఇప్పటిదాక నువ్వుజెప్పింది నేను యిన్న యిపుడు నేను జెప్పిందిగూడ నువ్వు యినాలె..... నిన్నటిసంది మనం ఏం దినలె. ఎందుకిట్ల ఉపాసముండాలె దాపోయి కష్టంచేస్కుని బతుకుదం."

## మనసు నిండింది

"ఛీ నీయవ్వ బిచ్చపొనికి బుట్టి బిచ్చమెత్తుకోను నామోషైందిరా నీకు."

"నేను పుట్టుడే బిచ్చపోనిగ బుట్టతే బిచ్చపోనికి పుట్టిందానికి నన్ను బిచ్చపోన్ని జేస్తున్నవ్ నువ్వు."

"అరె వారి....ఏందిర గిట్ల తయారైనవ్."

"అదిగాదు బాపు......ఒడ్లోడు ఏంజేస్తడు......"

"కట్టెపని...."

"అవ్ మరి ఆళ్లు కష్టంజేసి బతుకతల్లేరా. కుమ్మరోడేంజేస్తడు?"

"కుండల్ జేస్తడు."

"గదేబాపు నేను జెప్పేది కుమ్మరోడు, కమ్మరోడు, రజకుడు, వడ్డెరోడు అందరు ఎవరికి చాతనైన కష్టం వాడు జేసి బతుకుతాంటే దునియాల మనమేగి అడుక్కదినుడేంది? ఇన్నేండ్లు ఎట్లనో అడుక్కదిన్నవు. జనం సుత యిదివరకు తీరు దానధర్మాలు జేస్తలేరు. ఇగనన్నా మనం రెక్కలకష్టంజేసుకుని బతుకుదం."

............

"దా బాపు గాసెంటర్‌ల నుంచుని ఏ మేస్త్రిని బతిమిలాడుకున్న గింత పనిప్పిస్తడు. సా పోదం."

* * *

"అరె వారీ...."

"ఏంది బాపు.....కష్టమనిపిస్తుందా పెయి అలిసినట్టైందా-నామీద కోపమొచ్చిందా....?"

"లేదురా కొడుకా....రోజూ అడుక్కదింటే కడుపు సగంనిండుతుంటే.... ఇయ్యాల కష్టంజేసి సంపాదించుకుని తింటే.....నీయవ్వ....మనసే నిండిపోయింది గదరా....పుట్టి....పుట్టి గిన్ని దినాలాయె....ఎన్నడూ గింత తుర్తి (తృప్తి)గ దినలేదురా....ఇయాల......నాకెంతో సంబరంగ వుందిరా..."

"బాపూ....."

"అవుర కొడుకా.....సేతులున్నయి సెయిజాపి అడుక్కుంటానికిగాదురా.... సెమటోడ్చి పనిజేస్తానకని....నా కియ్యాలనే ఎర్కైందిరా - !!!" ○




వెలువడుతోంది! వెలువడుతోంది!!

తెలుగు విద్యార్థి

ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య ప్రత్యేకసంచిక!

ప్రొఫెసర్ వెంకటరంగయ్య గారు జగమెరిగిన విద్యావేత్త 1991 జనవరి 8వతేది ఆచార్యజీ 102వ జన్మదినం.

చరిత్రకారునిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, గ్రంధ విమర్శకునిగా, గ్రంధకర్తగా, పత్రికా సంపాదకునిగా, సహకారోద్యమ బోధకునిగా ఆచార్యజీ సర్వతోముఖప్రజ్ఞ నిరుపమం దాదాపు రెండున్నర దశాబ్దాలు 'తెలుగువిద్యార్థి'లో "ప్రశ్నలు-సమాధానాలు" శీర్షిక ద్వారా విద్యార్థులను, అధ్యాపకులను అలరింపచేసారు.

అట్టి మహనీయుని జన్మదినోత్సవ సందర్భముగా తెలుగువిద్యార్థి 1991 జనవరి సంచిక ఆచార్యజీ స్మారక సంచికగా వారి బహుముఖ ప్రజ్ఞావిశేషాలను వివరించే ప్రముఖుల వ్యాసాలు, కవితలు, ఫోటోలతో సర్వాంగ సుందరముగా వెలువడుతోంది. మీకాపీ నేడే రిజర్వుచేసుకోండి.

విడిప్రతి వెల రు. 4-00
సంవత్సరచందా రు. 42-00

ప్రతులకు: మేనేజరు తెలుగువిద్యార్థి పోస్టుబాక్సు నెం.1 మచిలీపట్నం